# తమాషా జోక్స్



రోహిణి పబ్లికేషన్స్ రాజమండ్రి - 1.

☺ "మీరెందుకు జీవితాంతం బ్రహ్మచారిగా ఉండిపోయారు" ఒక పత్రికా విలేకరి ఒక ముసలివాణ్ణి అడిగాడు. ఆయన చెప్పాడు. "అవి నేను యవ్వనంలో ఉన్న రోజులు. అపుడు నేనొక పార్టీకి అటెండయ్యాను. తలవని తలంపుగా నా కాలు ఒక మహిళ చీరపైపడి చీర చిరిగింది. నన్ను గొడ్డును బాదినట్టు బాదారు. ఈలోగా ఆ మహిళ నన్ను చూసి "మీరాండీ! క్షమించండి, ఏమనుకోకండీ! మా ఆయనేమో అనుకొన్నాను" అంది. అంతే అప్పటినుండి పెండ్లి చేసుకోకూడదనే నిశ్చయానికి వచ్చేశాను'



☺ రాత్రి 12గంటలయింది. పిల్లవాడు యింకా నిద్రపోలేదు. ఒక్కసారిగా పిల్లవాడు వాళ్ళమ్మని "మమ్మీ! నాకు నిద్రరావటంలేదు. నాకొక కథ చెప్పవూ! అని అడిగాడు. వెంటనే వాళ్ళమ్మ "యింకొంచెం సేపు ఆగమ్మా! మీ నాన్నగారు వస్తారు. మనిద్దరికి ఒక మంచి కథ వినిపిస్తారు" అంది. అంతే పిల్లవాడు బిత్తరపోయాడు.

☺ "అమ్మా! ఒకటికి ఒకటి కలిపితే రెండుకంటే ఎక్కువ ఎలా వస్తుందమ్మా? చెప్పమ్మా! అందరూ నన్ను ఈ క్విజ్ అడుగుతున్నారు'

అన్నాడు. "ఒకటికి ఒకటితో పెండ్లి చేసినప్పుడు" టక్కున జవాబిచ్చింది మమ్మీ!.

☺ కొడుకు : అమ్మా! పక్కింటావిడ పేరు డార్లింగా?

అమ్మ : కాదమ్మా ఆవిడపేరు రమ్య.

కొడుకు : మరినువ్వు షాపుకి వెళ్ళినపుడు నాన్న ఆవిడ్ని 'డార్లింగ్' అని పిలుస్తున్నాడేంటీ!

☺ మొదటివాడు (రెండవవానితో) : మీ యిల్లు ఎక్కడ?



రెండవవాడు : పోలీస్ స్టేషన్ ఎదురుగా!

మొదటివాడు : పోలీస్ స్టేషన్ ఎక్కడ?

రెండవవాడు : మా యింటికెదురుగా!

మొదటివాడు : రెండూ ఎక్కడున్నాయి? రెండోవాడు : ఎదురెదురుగా.

☺ ఉపాధ్యాయుడు : పరీక్షలొచ్చేస్తున్నాయ్! మీకేమన్నా ప్రశ్నలుంటే అడగండి! చెబుతాను.

కొంటెపిల్లాడు : మీరు యింత బాధపడే బదులు, ప్రశ్న పేపరు ఎక్కడ ప్రింటవుతోందో చెప్పొచ్చుగా!

☺ రాము : నీ వయస్సెంత?

సోము : పన్నెండు సం॥లు.

రాము : క్రితంసారి కూడా నువ్వు యిలాగే చెప్పావే!

సోము : అయితే ఏంటట. నేను మాటమీద నిలబడే రకాన్ని.



☺ కొడుకు:(పిసినారి తండ్రితో) నాన్నా! రాత్రి కలలో నువ్వు ఐదు రూపాయలు ఇచ్చావు.



తండ్రి : అయితే పాకెట్‌మనీగా అర్థ రూపాయి ఉంచుకొని మిగిలిన నాలుగున్నర ఇచ్చేయ్!

(కొడుకు బిత్తరపోయాడు)

☺ కోపిష్ఠి తండ్రితో కొడుకు : నాన్నా! నీవెప్పుడూ కఠినమైన పరుషమైన మాటలే మాట్లాడతావేం! కొంచెం మంచిగా తీయగా మాట్లాడ వచ్చుగా?

కోపిష్ఠి తండ్రి : ఆ! నిజమే! పంచదార, తేనె, జిలేబి, మిఠాయి బెల్లం, యింకా చాలుగా.... (అన్నాడు కోపంగా)

కొడుకు : చాలు నాన్నా! యింకెప్పుడూ నిన్నడగను!.

☺ ఇద్దరు అమాయకులు మాట్లాడు కొంటున్నారు.

ఒకడు : నిన్న మా గడియారం పోయిందిరా?

రెండోవాడు : తిరిగేదేపోయిందా? లేక, పాడయినదా?

ఒకటోవాడు : తిరిగేదేపోయిందిరా!

రెండోవాడు : బోరుకొట్టి ఎక్కడికైనా షికారు తిరగటాన్కి వెళ్లిందేమో! కంగారుపడకు! అదే వస్తుంది.



☺ తిండిపోతుతో సోము : ఒరే! నీ దగ్గర రెండు మామిడిపండ్లున్నాయనుకో! అపుడే నీ ఫ్రెండ్స్ ఇద్దరొచ్చారనుకో! నీవేమి చేస్తావురా?

తిండిపోతు : వాళ్ళెప్పుడు పోతారా అని ఎదురు చూస్తాను.

☺ మొదటివాడు (రెండవవానితో) : ఒరేయ్! రారా! మనిద్దరం ఈత నేర్చుకోటానికి పోదాం!

రెండోవాడు : వద్దురా! ఈతవస్తేగాని నీటిజోలికిపోనని ప్రతిజ్ఞ చేశారా!

☺ కొంటెపిల్ల : డాడీ! అయామ్ మ్యాడ్ అంటే ఏమిటి?

డాడీ : నేను పిచ్చివాడ్ని.

కొంటెపిల్ల : చక్కగా, కరక్టుగా చెప్పావు నాన్నా?

☺ ఉపాధ్యాయుడు : ఏరా రామూ! గాడిదలా జమకడుతున్నావా నన్ను!

రాము : నాకేం తెలియదండీ! నేనీ తరగతికి కొత్త.

☺ మాష్టారు : కర్ర నీటిలో ఎందుకు మునగదురా! రవీ!

రవి (టక్కున) : కర్రకు ఈతొచ్చుసార్!

☺ టెలిఫోన్‌లో విద్యార్థి (హెడ్మాస్టర్‌తో) హలో! హెడ్మాస్టరుగారా! ఈ రోజు మా అబ్బాయికి వంట్లో బాగోలేదు. అంచేత బడికిరాడు. శెలవు ఇప్పించండి.

హెడ్మాస్టర్ : సరే! ఎవరు మాట్లాడుతుంట!



విద్యార్థి : మా నాన్నని మాట్లాడుతుంట.

☺ శిక్షకుడు (విద్యార్థులతో) : పిల్లలూ! అక్షరమాలలో 'అ' తర్వాత వచ్చేదేంటిరా? (ఏ అక్షరం వస్తుంది?)

విద్యార్థులు : 'అ' తర్వాత అన్ని అక్షరాలు వస్తాయి సార్! (శిక్షకుడు బిత్తరపోయాడు)

☺ తండ్రి : ఎవర్రా! నా జేబులో డబ్బులు తీసింది?

కొడుకు : నేనే నాన్నా!

తండ్రి : ఏరా! అంత ధైర్యంగా చెబుతున్నావు? వీపు చీరేస్తాను భడవా?

కొడుకు : అమ్మే తియ్యమంది నాన్నా? అమ్మా చూడవే (కిక్కురు మనలేదాయన)

☺ మాష్టారు : పిల్లలూ! మీకు చంద్రుని పైకి వెళ్ళాలని ఉందా? చంద్రుడు మహాఅందంగా ఉంటాడు!

పిల్లలు : ముందర ఇది చెప్పండి! అక్కడ స్కూలు ఏమిలేదు కదా!

☺ మొదటి వ్యక్తి : నాకు సితారు వాయించటం వచ్చు. తబలా వాయిస్తాను! ఫిడేలు వాయిస్తాను, మృదంగం వాయిస్తాను వయోలిన్ వాయిస్తాను! మరి మీకేమైనా వచ్చునా?



రెండో వ్యక్తి : ఆ నాకూ వచ్చు! రేడియోవాయిస్తాను! రేడియోగ్రామ్ వాయిస్తాను. టి.వి.వాయిస్తాను చాలా! ఇంకేమన్నా కావాలా

(చిరాకుతో అన్నాడు).

☺ భక్తాగ్రేసరుడు : హే భగవాన్! సబ్‌కా మాలిక్ తూ హై! సర్వులను రక్షించేవాడవు నీవే! మరి నీ రక్షణ భారము చూసుకొన్న తర్వాతే మమ్ములను రక్షించు తండ్రీ! నీ భక్తుడను. నీకు చెప్పినందుకు క్షమించు!

☺ సింధు : నా పన్ను చాలా తీవ్రంగా బాధ పెడ్తోంది!

బిందు : అదే నా పన్నయితే వెంటనే ఊడబెరికించుతా!

సింధు : నీ పన్నే అయితే నేను కూడా ఊడబెరికించుకుంటా!



☺ ఒక కొంటెపిల్లాడు మాష్టార్ని ఆటపట్టించాలని "మాష్టారూ! నడుస్తున్న బండిలోనుండి ఎప్పుడు దిగాలి సార్!

మాష్టారు : దగ్గరలో హాస్పిటల్ ఉందో లేదో చూసుకొని.

☺ జ్యోతిష్యుడు ఒకని చేతిని పరీక్షిస్తూ : నీ చేతిరేఖలు నీకు విద్యాయోగం ఉందని చెబుతోంది.

వ్యక్తి: కొన్ని సంవత్సరాలనుండి చదువుతున్నా కాని ఎప్పుడు ప్యాసవుతానో చెప్పు!

జ్యోతిష్యుడు : అది ఇందులో లేదు.

☺ రింకు : టింకూ! గులాబ్‌జాం తినటం వల్ల లాభమా? నష్టమా?



టింకూ : నువ్వు తినిపిస్తే లాభం! నన్ను తినిపించమంటే నష్టం.

☺ అమ్మ : చచ్చిపోవే! నీతో మహాఇబ్బందిగా ఉంది! ఏ నుయ్యోగొయ్యో చూసుకో!

కూతురు : బట్టలు తడిసి పాడైపోతాయేమోనే!

☺ మాష్టారు : ఒరేయ్! సైకిలు ఏ లింగమో చెప్పరా!

బడుద్ధాయి : ఇంతేనా సార్! పురుషుడుతొక్కితే పుంలింగము. స్త్రీ తొక్కితే స్త్రీలింగము అంతే. మాష్టారు అవాక్కయిపోయారు.

☺ తండ్రి (కొడుకుతో) : ఎందుకేడుస్తున్నావురా! మీ మాష్టారుగారికి జబ్బు ఎక్కువైందా?

కొడుకు : కాదు నాన్నా! ఆయనకి జబ్బు తగ్గిపోతోందని.

☺ పిల్లవాడు : అమ్మా! నువ్వెక్కడ పుట్టావే?



అమ్మ : వైజాగ్‌లో.

పిల్లవాడు : మరి నాన్న ఎక్కడ పుట్టారు?

అమ్మ : విజయవాడలో.

పిల్లవాడు : మరి బామ్మ ఎక్కడ పుట్టింది?

అమ్మ : రాజమండ్రిలో.

పిల్లవాడు : మరినేనెక్కడ పుట్టాను?

అమ్మ : హైదరాబాద్‌లో.

పిల్లవాడు : అమ్మా! నాకో విషయం తెలియటంలేదే! మనందరం కలిసి ఎకాఎకిని ఎలా కలిశామే!

☺ "అమ్మా! క్రొత్తగా మనింటిప్రక్కకి వచ్చినావిడ ఈ రోజు నాతో

మాట్లాడిందే" చెప్పింది బుల్లి ముద్దుగా.

"మంచి పిల్లల్ని అందరూ మెచ్చుకొంటారు. ఏం మాట్లాడిందేవిటి నీతో" అడిగింది అమ్మ!

"ఆమె చెప్పిందీ! ఈ రోజునుండి నువ్వు మా తోటలోకి వచ్చి జాంపండ్లు కోసావంటే నీకాళ్ళు విరగ్గొడతానంది" బుల్లి తల్లి బిత్తరపోయింది.

మాష్టారు : ఒరేయ్! నీ పేరు, మీ నాన్నపేరు చెప్పరా!



కుర్రాడు : నా పేరు సూర్యప్రకాశ్ మరి మా నాన్న పేరు జీవన్‌బాల.

మాష్టారు : అదే ఇంగ్లీషులో ఏడవరా?

కుర్రాడు : మై నేమ్ ఈజ్ సన్‌లయిట్ అండ్ మై ఫాదర్ నేమ్ ఈజ్ లైఫ్ బాయ్.

ఉపాధ్యాయుడు : ఏరా! నువ్వూ, రమేషూ వ్రాసిన ఆవు వ్యాసం ఒక్కలాగే ఉంది. ఒక్క అక్షరం కూడా పొల్లుపోలేదు. ఏం కాపీ కొట్టారా?

సురేష్ : మరిమేమిద్దరం ఒకే ఆవును చూస్తూరాశామండీ! అంతే!

బాటసారి : బాబూ! ఈ రోడ్డెక్కడికిపోతుంది!

వ్యక్తి : తిన్నగా పోతే దక్షిణానికి. అటు తిన్నగాపోతే ఉత్తరానికి, తర్వాత తూర్పుకు, ఆఖరుకు పడమరకు తిరిగి చివరకు యిక్కడికే వస్తుంది బాబూ!



అధ్యాపకుడు : రవీ! మంచానికి కాళ్ళెన్నిరా?

రవి (గొప్పగా) : ఆరు సార్!

అధ్యాపకుడు : అదెలారా?

రవి : మరిదానిపై నేను పండుకొంటాగా?

నాన్న : ఒరేయ్ ఆవుమీద కూర్చుని ఏం జేస్తున్నావురా!

కొడుకు : మరి మాష్టారు 'ఆవు'మీద 'వ్యాసం' రాసుకురమ్మన్నారుగా అందుకని.

మాష్టారు : పిల్లలూ! నిన్న 'కొబ్బరిచెట్టు' మీద వ్యాసం రాసుకు రమ్మన్నాను. రాసుకొచ్చేరా.



పిల్లలు : ఆ... రాసుకొచ్చామండీ!

మాష్టారు : ఏరా! సోంబేరీ! నీవు మాట్లాడవేం!

సోంబేరి : రాశానండీ! మా యింటికెప్పుడొస్తారండి.

మాష్టారు : ఎందుకురా!

సోంబేరి : మరి నా వ్యాసం ఎప్పుడు చూస్తారు?

ఆ...!

తండ్రి : "ఏ గాడిదరా ఇలా చెయ్యమని చెప్పాడు?"

కొడుకు : నువ్వే నాన్నా!

అమ్మ : ఏరా భడవా! మన టామీనెందుకలా ఏడిపిస్తావ్! ఈసారి దాని ముక్కుపట్టుకులాగావో నీ ముక్కుపిండేస్తా! దాని కాలు పట్టుకులాగావో నీ కాలు విరగ్గొడతా! దాని చెవి పట్టుకులాగావో

నీ చెవులు మెలిపెట్టేస్తా! జాగ్రత్త!

కొడుకు : మరినే దాని తోక పట్టుకులాగితే...... (అమ్మ బిత్తరపోయింది)

☺ లెక్చరర్ : నేనిప్పుడు ఈ వందరూపాయల నోటును టెస్ట్‌ట్యూబ్‌లో



వేసి మండిస్తున్నా! ఇది మండుతుందా! మండదా? నువు చెప్పరా ప్రకాష్!

ప్రకాష్ : మండదండీ!

లెక్చరర్ : వెరీ గుడ్! బాగా చదువుతున్నావన్న మాట! ఎలా చెప్పగలిగావు?

ప్రకాష్ : సింపుల్ సార్! ఎవరైనా వందరూపాయలు తగులబెట్టు కుంటారా సార్!

లెక్చరర్ : ఆc...!

☺ మాష్టారు : ఒరేయ్ బబ్లూ! "వాడు దొంగిలించుచున్నాడు" ఈ వాక్యాన్ని భవిష్యత్కాలంలోనికి మార్చరా?

బబ్లూ : వాడు జైలు కెళ్తాడు. మాష్టారు ఆశ్చర్యపోయారు.

☺ పిల్లవాడు : అమ్మా! మన టామీ అస్తమానూ నన్నేడిపిస్తోందే! నా గ్లాసులోని పాలన్నీ త్రాగేస్తోందే!

అమ్మ : నువ్వు కర్రతో ఒక్కటియ్యిలేకపోయావా?

పిల్లవాడు : ఎందుకమ్మా కర్రతో దాన్ని కొట్టడం! ఈ వేళ నేను దానిమీద పగతీర్చుకున్నాగా?

అమ్మ : ఎలా?



పిల్లవాడు : అది నా గ్లాసులోని పాలు తాగింది కదా నాకు వళ్ళుమండి దాని గ్లాసులోని పాలన్నీ, క్రిందపడినవీ అవీయివీ మొత్తం త్రాగేశాగా.......

అమ్మ : హా.......

☺ నాన్న : ఒకడొక గొడుగు ఎనభై రూపాయల ఏభైపైసలకి కొని డబ్భై ఐదు రూపాయలు డభైఐదుపైసలు అమ్మాడు అతనికి లాభమా! నష్టమా!

కొడుకు : రూపాయల్లో నష్టం, పైసల్లో లాభం వచ్చింది డాడీ!

(కొడుకు తెలివికి మూర్ఛబోయాడు తండ్రి)

☺ 'పిల్లలూ! రైల్వేగేట్లు ఎందుకు పెడతార్రా?



"ఏ రైలన్నా పట్టణంలోకి ప్రవేశిస్తుందే మోనని భయపడి"

☺ ఉపాధ్యాయుడు : పారదర్శక పదార్థవస్తువుకు ఉదాహరణ చెప్పరా!

పిల్లవాడు : అంటే ఏంటండీ.

ఉపాధ్యాయుడు : పారదర్శకమంటే ఆ వస్తువునుంచి ఇటునుండి అటు, అటునుండి ఇటు చూడగలము.

పిల్లవాడు: కిటికీ సార్! ఠక్కున జవాబిచ్చాడు.

(తలబాదుకున్నాడు టీచర్).

☺ ఒరేయ్ ఇలాంటి కఠినపదాలు వాడవద్దురా! అందరూ అర్థం చేసుకోలేరు!

'మరి కాళిదాసువాడేడుగా"

"వాడెవడు! ఈ రోజునుండి వాడితో ఆడటంమానెయ్"

☺ హిందీమాష్టారు : ఒరేయ్! లింగములు ఎన్నిరకములురా?"



కొంటె విద్యార్థి : మూడు రకములు అండీ!

హిందీ మాష్టారు : ఏమిటవి?

కొంటె విద్యార్థి : షిల్లింగ్, డార్లింగ్, డార్జిలింగ్.

(తరువాత ఏం జరిగిందో మీరూహించుకోవచ్చు)

☺ తండ్రి (కొడుకును పరీక్షించాలని) : ఒరేయ్! ఒక రూపాయి నేను, ఒక అర్ధరూపాయి అమ్మ యిచ్చారనుకో! రెండూ కలిపితే ఎంత వుతుందిరా!

కొడుకు : గొడవవుతుంది డాడీ...."నేనేం తక్కువా అని అమ్మగొడవ చేయదూ?"

☺ "నాన్నా! అమ్మ నన్ను కొట్టింది!"

"ఏం ఎందుకు కొట్టిందిరా?"

"మరేమో! అగ్గిపుల్ల వేస్ట్ చేసానని"

"ఏందానికే కొట్టిందా! నేన్నమ్మనురా!"

"లేదు డాడీ! నేను ఒక్క అగ్గిపుల్లే గీచి పరుపుమీద పెట్టాను మరి"

(తరువాత ఏం జరిగిందో ఊహించుకోండి)

☺ ఉపాధ్యాయుడు : మీ పరిస్థితేం బాగోలేదు. ప్యాసయ్యేటట్లులేరు! మిమ్మల్ని పరీక్షలకి కూర్చోబెట్టనురా!

పిల్లలు : మీరు కూర్చోబెట్టొద్దుసార్! మేము నించునే వ్రాస్తాము.



☺ హఠాత్తుగా కరెంట్‌పోయింది. క్రొవ్వొత్తులు వెలిగించారు. చాలా ఉక్కపోతగా ఉంది. ఈ మధ్యలో ఒకాయన వచ్చి "ఫ్యాన్ వేసుకో వచ్చుగా" అన్నాడు.

ఆ యింటిలోనున్న చిన్నపిల్లాడు అమాయకంగా "ఫ్యాన్ వేస్తే క్రొవ్వొత్తులు ఆరిపోతాయని" అనే సరికి అందరికీ నవ్వువచ్చింది.

☺ డ్రాయింగ్ టీచరు : పిల్లలూ! గడ్డితింటున్న ఆవుబొమ్మ వేసుకు రండిరా!



కొంచెం సేపట్లో ఒక అబ్బాయి ఖాళీ కాగితం పట్టుకు వచ్చి చూపించాడు.

డ్రాయింగ్ టీచరు : (కోపంతో) బొమ్మ ఏదిరా?

పిల్లవాడు : ఆవు గడ్డిఅంతా మేసేసి యింకో చోటికిపోయింది. ఇక మిగిలేది క్లీన్ మైదానమే కదా!

☺ ఒకడొక కుక్కపిల్లను కొందామని వెళ్ళాడు.

అమ్మేవాడు : రండిసార్! మంచి మంచి బుజ్జి బుజ్జి కుక్కపిల్లలున్నాయి మా వద్ద. చూపించమంటారా!

కొనేవాడు : తెల్లని అందమైన జాతి పౌరుషంగల విశ్వాసపాత్రమైన కుక్కపిల్లని చూపించు.

అమ్మేవాడు (ఒక కుక్కపిల్లను చూపిస్తూ) : చూడండిసార్! ఇది చాలా

అందమైన తెల్లని విశ్వాసంగల కుక్కపిల్ల. దీన్ని యిప్పటికి మూడు సార్లు అమ్మాను. (కొనేవాడు పారిపోయాడు)

☺ రిపేరుకొచ్చిన ఫ్యాన్‌ను చూసి మెకానిక్ : "ఫ్యాను యితరులకివ్వ వద్దండి! ముఖ్యంగా యిరుగుపొరుగువారికి! పాడయిపోతుంది" "అదన్నమాట అసలువిషయం! ఎందుకు పాడయిందా అని ఆలోచిస్తున్నా! ఇదిమా ప్రక్కింటివాళ్ళదిలే"

☺ పేరుగడించిన సాధువుగారొకరు ఊర్లోకొచ్చారు. ఎక్కడెక్కడినుంచో జనం వచ్చి చూసి వెళ్తున్నారు. ఒక వ్యక్తి ఆయన పాదాలు తాకి "స్వామీజీ! భార్యనులొంగదీసుకొనే ఉపాయమేదన్నా చెప్పండి నాకు" అన్నాడు.

స్వామీజీ దానికి బదులిస్తూ : ఓ మానవా! అదే తెలిస్తే నేను సాధువుల్లో ఎందుకు కలుస్తాను" అన్నాడు.

☺ ఒక త్రాగుబోతు పూర్తిగా తాగి యింటికొచ్చాడు. వాడి భార్య వాళ్లాయన్ని సంతోషపెడదామని పూరీలు, బూరెలు, గారెలు చేసింది.



రాగానే చెప్పింది.

"మీ కోసం పూరీలు, బూరెలు, గారెలు చేశానండీ!

త్రాగుబోతు : పూరీలెందుకు చేశావు.

త్రాగుబోతు భార్య : తింటానికి.

త్రాగుబోతు : గారెలెందుకు చేశావు.



త్రాగుబోతు భార్య : తింటానికి.

త్రాగుబోతు : బూరెలెందుకు చేశావు.

త్రాగుబోతు భార్య : తింటానికి.

త్రాగుబోతు : అన్నీ తింటానికి చేస్తే నా కోసం ఏం జేశావే అని ఒక్క పీకు పీకాడు. (త్రాగుబోతు భార్య ఆనాటినుండి తాగినవాడికి ఏదయినా పెడితే ఒట్టు)

☺ ఒక త్రాగుబోతు పూర్తిగా తాగి తూలుతూ నడుస్తూ అక్కడేయున్న పైలట్‌తో,

త్రాగుబోతు : ఓ డ్రయివర్! నా కోసం ఓ టాక్సీ తీసుకొస్తావా?

పైలట్ : కళ్ళు కనబడ్డంలేదా! నేను పైలట్‌ని.

తాగుబోతు : ఓయ్! అంతమాత్రానికే అంత కోపమెందుకయ్యా! అయితే ఓ విమానాన్ని తీసుకురావచ్చుగా!

☺ జడ్జి ఒక పరిచయస్తుడితో : ఓ మీరా! నేను వకీలుగా ఉండగా



సైకిలు దొంగిలించి వచ్చారు. నేను పబ్లిక్ ప్రాసిక్యూటర్‌నైనపుడు మోటారుసైకిలు దొంగిలించారు. ఇపుడు నేను జడ్జి అయినపుడు కారు దొంగిలించారు. చాలా విచిత్రంగా ఉందే!

అపరాధి : ఏంలేదుసార్! మీ మాదిరిగానే నాకు కూడా ప్రమోషన్ వచ్చిందంతే సార్!

☺ జడ్జి : నీ భార్యని గొంతు పిసికే ఎందుకు చంపావు?

ముద్దాయి : సార్! నేను శాంతినికోరే శాంతికాముకుడ్ని సార్! రాత్రివేళ పిస్తోలుపేల్చి ఇరుగుపొరుగువార్ని ఇబ్బంది పెట్టడం యిష్టంలేక.

☺ జడ్జి : ఈ దంపతుల కలహంలో సాక్షిగా మీరేదైనా చెప్పదలచు కొన్నారా?
సాక్షి : ఇందుకే సార్! అసలు నేను పెళ్ళి చేసుకోలేదు.

☺ జడ్జి : ఏం! కోర్టుకు రావటం ఇదేనా మొదటిసారి.
అపరాధి : అవును సార్! ఇప్పటివరకూ పోలీసులు నన్ను పట్టుకోవటంలో విఫలమయ్యారు సార్!

☺ జడ్జి (దొంగతో) : ఏరా! మళ్ళీ వచ్చావు! ఈసారి కఠినశిక్ష పడ్తుందని చెప్పానా?
దొంగ : సార్! అందరూ బ్రతకాలి కదా సార్! మొన్న 420గారి అమ్మాయి పెద్దమనిషి అయ్యిందండి. ఒరేయ్ నీ అవసరం వచ్చిందిరా! అన్నారండీ! అంతే!

☺ ఒక బాలుడు నీళ్ళు తోడటాన్కి బావిదగ్గరకు వెళ్ళాడు. బావిలో తన



ప్రతిబింబాన్ని చూచి పరుగెత్తుకొచ్చి వాళ్ళమ్మతో "అమ్మా! బావిలో దొంగాడున్నాడు"
"పద చూద్దాం" బావిలోనికి యిద్దరూ తొంగిచూసారు. అప్పుడు పిల్లవాడు "అమ్మా! దొంగేకాదు! వాడి అమ్మకూడా ఉందే!

☺ సునీత : కమల్! కొంచెం నీ పర్సు ఒకసారివ్వవా?
కమల్ : ఇవ్వను.



సునీత : యిప్పుడు నువ్వు యివ్వకపోతే నా హృదయం మండిపోతుంది.
కమల్ : అయితే చల్లనినీరుత్రాగు.

☺ హిందీలో (ఖా) అంటే తిను అని అర్థము. "జా" అంటే 'వెళ్ళు' అని అర్థము. ఒక కొంటె పిల్లవాడు మార్వాడి మిఠాయికొట్టుకెళ్ళి అడిగాడు. "దీని పేరేంటి?"
"జహంగీర్"
"మరి దీని పేరు?"
"గులాబ్‌జాం"
"మరి దీని పేరు"
"కాజా" పిల్లవాడుదాన్ని తినటం మొదలెట్టాడు. షాపువాడికి వళ్ళుమండి "ఏంజేస్తున్నావు?" నువ్వే కదా! చెప్పావు తినివెళ్ళమని.

☺ ముంబయిలో కొంతమంది ఓ బస్సులో ప్రయాణం చేస్తున్నారు.



కండక్టర్ వచ్చి టికెట్ అడుగుతున్నాడు ఒకాయన డబ్బులు తీస్తూ
మొదటివాడు : "మహమ్మద్ అలి'
రెండోవాడు : సెంట్ జోసఫ్
మూడో ఆమె : మహాలక్ష్మి
ముంబయికి కొత్తగా వచ్చిన ఒక బాలుడు ఇదంతా చూసి పేరు చెప్పాలేమోననుకొని కండక్టర్ టికెట్ అనేసరికి "నా పేరు హమీద్ ఆలి" అన్నాడు. అందరూ గొల్లుమని నవ్వారు.

అందరూ వారి వారి స్టాప్స్‌కి టికెట్స్ తీసుకుంటున్నారని తెలియని పిల్లవాడికి వారంతా ఎందుకు నవ్వుతున్నారో అర్థంకాలేదు.

☺ ఒక స్కూల్లో ఇన్స్పెక్షన్ జరుగుతోంది. ఇన్స్పెక్టరు, హెడ్మాస్టర్ మరియు ఆ క్లాసు మాష్టారు ఒక తరగతిలో ప్రశ్నలు వేస్తున్నారు.

ఇన్స్పెక్టరు : ఒరేయ్! జనకుడి ధనుస్సును ఎవరు విరిచార్రా!



పిల్లవాడు : (భయపడుతూ) సార్! నే... విరవ...లేదండీ!

ఇన్స్పెక్టర్ : నెక్ట్స్.

తరువాతి పిల్లవాడు: వాడే విరిచాడండీ! అబద్ధాలాడుతున్నాడు.

ఇన్స్పెక్టరుకు మతిపోయి మాష్టారుకేసి తిరిగారు.

మాష్టారు : ఏమనుకోకండి. వాడే విరగ్గొట్టుంటాడు! భయమేసి చెప్పట్లేదు.

ఇన్స్పెక్టరుకు ఈసారి పూర్తిగా మతిపోయి హెడ్మాస్టర్ కేసి తిరిగి చూసాడు.

హెడ్మాస్టరు : మీరు పదండిసార్! నేను నిజం జెప్పిస్తాగా. (ఇన్స్పెక్టర్ రిపోర్ట్‌ను చింపేసి తల బాదుకున్నాడు)

☺ అమ్మ : ఏరా! స్కూల్‌కెళ్ళలేందేం!

కొడుకు : ఎందుకమ్మా! మాష్టారు ఎప్పుడు చూసినా మమ్మల్నే ప్రశ్నలడిగి తెలుసుకొంటున్నారు.

☺ ఒక పిల్లవాడు ప్రజావైద్యశాలలో చేర్పించిన వాళ్ళమ్మను చూడటాన్కి వెళ్ళాడు. అక్కడ ఒక నర్సు కనపడింది.

నర్సుతో పిల్లవాడు : మీరిక్కడ ఎంతకాలంనుండి ఉంటున్నారు.

నర్సు : రెండు సంవత్సరాలనుండి.



పిల్లవాడు : మరి మీకు పిల్లలెంతమంది?

నర్సు : నాకు పిల్లలులేరు.

పిల్లవాడు : "పిల్లలు లేరా! రెండురోజులనుండి ఉంటున్న మా అమ్మకే మంచి బాబు పుట్టాడు. మీరు రెండు సంవత్సరాలనుండి ఉంటున్నారు. పిల్లలేకలగలేదంటే భలే ఆశ్చర్యంగా ఉందండీ"

☺ ఒక క్లాసులో వ్యతిరేకపదాల్ని గురించి మాష్టారు చెప్తున్నారు. రాత్రికి పగలని, సూర్యుడికి చంద్రుడని, జయమునకు అపజయమని, మాష్టారు వ్యతిరేకపదాల్ని చెప్తున్నారు.

ఒక పిల్లవాడ్ని ప్రశ్నించారు : "వందితుడు" వ్యతిరేకపదం చెప్పరా!



పిల్లవాడు : "పామరుడు"

మాష్టారు : స్నేహితుడు.

పిల్లవాడు : శత్రువు.

మాష్టారు : భర్త లేని భార్య.

పిల్లవాడు : పెండ్లికాని తండ్రి.

మాష్టారు : మంచివాడు.

పిల్లవాడు : దొంగ.

మాష్టారు : నువ్వేకావాలి.

పిల్లవాడు : నేనే వెళ్ళాలి.

అని ఆ పిల్లవాడు విసుగొచ్చి వెళ్ళిపోయాడు.

☺ (పిల్లవాడి ప్రోగ్రెస్ రిపోర్ట్‌చూసి)



అమ్మ : వెరీగుడ్ బాబూ! చదువులో బాగా ముందున్నావు సరే! మార్కులన్నీ ఫస్ట్‌గా వచ్చేయ్! అంతా బాగానే ఉంది. మరి పెద్దయిన తర్వాత. ఏమవుదామనుకొంటున్నావురా డాక్టరా! యాక్టరా! ఏమిటి!

పిల్లవాడు (అమాయకంగా) : "తండ్రి' ' నవుతానమ్మా.

☺ ఓ కసాయివాడు ఒక మేకను బలివ్వటాన్కి తీసుకువెళ్తున్నాడు. అది గట్టిగా "మే,మే" అని అరుస్తోంది.

పిల్లవాడు : అదెందుకు అంత గట్టిగా అరుస్తోంది?

రెండోవాడు : దాన్ని బలివ్వటానికి తీసుకెళ్తున్నారు. కొంచెంసేపట్లో దాని తలనరికేస్తారు అందుకని.

పిల్లవాడు : ఓస్! అంతేనా! నేనొక స్కూలుకు తీసుకెళ్తున్నారేమో అనుకొన్నా!

☺ ఒక స్కూల్లో పరీక్ష జరుగుతోంది.

పిల్లలు (మాస్టారితో) : మీ మాస్టార్లంతా ఒకటేనండీ! నీతులు చెప్పుతారు కాని పాటించనివ్వరు.

మాస్టారు : ఏరా! ఏం జరిగింది!

పిల్లలు : మీరే కదాండీ ఏ పనినైనా ఐకమత్యంగా కలిసిమెలిసి చేస్తే తొందరగా అయిపోతుందని చెప్పారు. మరిప్పుడేమో విడివిడిగా దూరంగా కూర్చోబెట్టి పరీక్ష రాయమంటున్నారు. ఇది అన్యాయం



సార్!

మాష్టారు : హాం.....!

☺ ఒక నటుడు తన చిన్న ముద్దుల కొడుకుతో : ఏరా దీపావళికి నీకేం కావాలిరా!

ముద్దులకొడుకు : ఒక బుల్లి తమ్ముడ్నియ్యి డాడీ!

నాన్న : దీపావళి ఒక్కనెలే ఉందిరా! అదెలా సాధ్యం! వీలుపడదురా.

కొడుకు : ఎందుకు కాదు డాడీ! నీకేం తక్కువ! ఎక్కువమంది పనివారిని నియోగించు డాడీ! (తండ్రి బిత్తరపోయాడు).

☺ టీచర్ : గాడిదకు మనిషికి తేడా ఏంటిరా!

పిల్లవాడు : మనిషి గాడిదవ్వగలడేమో కాని గాడిద మనిషవ్వలేదు.

టీచర్ : ఓరి గాడిదా!

పిల్లవాడు : చూశారా సార్! నేను చెప్పింది నిజం...

☺ మొదటివాడు : కోడిపెట్టని వేడినీటిలో స్నానం చేయిస్తున్నావేంరా!

రెండోవాడు : ఉడకబెట్టిన గ్రుడ్లు యిస్తుందని.

☺ చరిత్ర పిరియడ్ జరుగుతోంది. ఇన్స్పెక్టరుగారు ఇన్స్పెక్షన్‌కొచ్చారు.

ఇన్స్పెక్టర్ : ఒరేయ్! భూమి, సూర్యుని చుట్టూ తిరగటానికి పట్టేకాలమెంతరా!

(పిల్లవాడు తెలియక బిక్కమొగం వేసి వాళ్ళమాష్టారుకేసి చూశాడు. మాష్టారు ఇన్స్పెక్టరుకు తెలియకుండా ఒక వేలుచూపెట్టాడు)



వెంటనే పిల్లవాడు : ఒకటండీ!

ఇన్స్పెక్టరు : ఏంటి ఒకటిరా!

పిల్లవాడు : మా మాష్టారు నాకు ఒక్కవేలే చూపించారు. అది ఒక రోజో, నెలో, సంవత్సరమో నాకెట్లా తెలుస్తుందండీ!

అప్పుడే చేరిన హిందీ స్టూడెంట్ : సర్! క్యామై అందర్ ఆశక్తాహూం (సార్! నేను లోపలకి రావచ్చునా?)

మాష్టారు : కమిన్! (రావచ్చు)

హిందీస్టూడెంట్ : ఎందుకుసార్ నన్ను తిడతారు? నేనేం తప్పు చేశానని! (హిందీలో కమిన్ అంటే నీచుడని అర్థము)

ఓ పల్లెటూరి బైతు దారిన పోతున్నాడు. అతని తలమీద ఒక గడ్డి పరక వ్రేలాడుతోంది. ఇతన్ని ఆటపట్టిద్దామని కొందరు స్టూడెంట్స్ గేళిచేస్తున్నారు. స్టూడెంట్స్ : చూశారా? ఆయనెంత గొప్పవాడో! తలపై గడ్డిపండిస్తున్నాడు.

పల్లెటూరి బైతు : దాని గురించే కదా! నా వెనుక ఎన్ని గాడిదలు ఒస్తున్నాయో! (యింక ఒక్కస్టూడెంటు అక్కడ ఉంటే ఒట్టు)

మాష్టారు : ఏరా! నా క్లాసులో మాట్లాడుతున్నారంట!

పిల్లలు : లేదండీ! నిద్రించే సమయంలో యితరులతో మాట్లాడటం మా కిష్టం ఉండదండీ!

ఇంటికో పెద్దాయన వచ్చారు. ఇంటి ముందునున్న కుక్కని చూచి "మీ కుక్క ఏమన్నా కరుస్తుందా?" అడిగాడు.





ఇంటాయన (గొప్పగా) : మా కుక్క అస్సలు కరవదండీ!

వెంటనే పెద్దాయన లోపలికొచ్చాడు. ఆ కుక్క వెంటనే కరిచింది

పెద్దాయన (అరుస్తూ) : మీ కుక్క కరవదన్నావుగా! మరి కరిచిందేం?

ఇంటాయన : నేను రైటే చెప్పాను. ఇది ప్రక్కింటాయన కుక్క

దారిలో కూర్చొని ఒకడొకేపాట పాడుతూ అడుక్కొంటున్నాడు. దగ్గరలో ఒక వ్యక్తి బస్కోసం వేచి ఉన్నాడు.

వ్యక్తి :నువ్వు ఒకే పాటపాడుతూ అడుక్కొంటున్నావు. నీకు బోరుకొట్టడం లేదా?

బిచ్చగాడు : ఏం చెయ్యనుసార్! ఇంతకుముందు నేను టి.వి. ప్రొడ్యూసర్ని పాటలను ఎంపిక చేసేవాణ్ని.



ఒక సినిమా నటి ఫిల్మ్షూటింగ్ కోసం స్టూడియోకెళ్ళింది. సెట్లో వేసిన డ్రాయర్ పొట్టిదిగాయుంది. అందుచేత కూర్చునేటపుడు ఇబ్బందివడింది. వెంటనే సెట్వేసినాయనతో కోపంగా "మీరిప్పుడే డ్రాయరు పైకి లేపి ఉంచండి. నాకు ఇబ్బందిలేకుండ ఉండాలిగా" (అంతే! అవాక్కయిపోయాడాయన).

ఒక ప్రఖ్యాత నటి ఇంటర్వ్యూ జరుగుతోంది. విలేఖరి : మీకు ప్రతి సినిమాలో హీరో యిష్టమా! విలన్ యిష్టమా!

సినీనటి : హీరో ఒక్కసారే ముట్టుకుంటాడు. అదే విలనయితే.....

ఒక నటి వాళ్ళమ్మతో అంటోంది :

నటి : "అమ్మా! నేనంటే హీరోకియిష్టమే! విలన్‌కీ యిష్టమే! నేనెవర్ని పెళ్ళిచేసుకోవాలో తెలియటంలేదు మమ్మీ!

నటి తల్లి : నువ్వు విలన్‌నే చేసుకోమ్మా! ఎందుకంటే హీరోది దెబ్బలు తినే బ్రతుకు. విలన్‌ది దెబ్బలు కొట్టే బ్రతుకు.

☺ ఒకడొక హోటల్‌కెళ్ళి ఆర్డరిచ్చాడు.

కష్టమర్ : బేరర్! ఏమున్నాయి తింటానికి.

బేరర్ : (చెప్పాడు)

కష్టమర్: ఒక దోసె పట్టుకురా!

బేరర్ : ఇంకా ఏంకావాలి సార్!

కష్టమర్ : ఆఁ... మరిచిపోయాను. ఒక పేపరు వెయిట్ కూడాతే.

బేరర్ : ఆఁ...

☺ ఒక నిరుద్యోగి ప్రతిరోజూ ఎంప్లాయిమెంటు ఆఫీసు చుట్టూ



తిరుగుతున్నాడు. ఒక నెల అయింది. అయినా అతనికి ఎంప్లాయిమెంటు అధికారినుండి ఏ విధమైన సమాచారం లభించ లేదు. అతడు ఎంప్లాయిమెంటు ఆఫీసర్‌తో అంటున్నాడు.

"అరే! ఒక నెలరోజులనుండి చూస్తున్నా! ఎవరికి నౌకరీ యిప్పించిన దాఖలాలు ఏవీలేవు. ఎందుకండీ ఈ ఆఫీసు"



ఆఫీసర్ : అరే బాబూ! ఈ ఆఫీసువల్లేరా నాకీ ఉద్యోగమొచ్చింది.

కిక్కురుమనకుండా వెళ్ళిపోయాడా వ్యక్తి.

☺ ఒక హిందీమాష్టారు తెలుగు వ్యాకరణం చెప్తున్నారు. సంధిగురించి



చెప్తూ "మానసిక + ఉల్లాసము = మానసికోల్లాసము. ఇందులో 'ఉ' ఎక్కడకు వెళ్ళిందిరా రామూ!

రాము : 'క' మింగింది సార్. మాష్టారు కంగారుగా : కక్కమను.

☺ ఒక ఏనుగు మొదటిసారిగా ఒక ఎలుకను చూసింది.

"నువ్వెవరు?" ఏనుగు అడిగింది.

"నేను ఎలుకను"

"నీ వయసెంత?"

"ఒక్క సంవత్సరం"

"అరే నా వయస్సు కూడా ఒక్క సంవత్సరమే! మరి నీవెందుకింత సన్నగా, చిన్నగా, పొట్టిగా వున్నావు".

"అసలు విషయమేమంటే నాకు మూడు, నాలుగు రోజులనుండి జబ్బుగా ఉంది" గొప్పగా చెప్పింది ఎలుక.

☺ ఒక చర్చిలో ఒక ఫాదరు పాపం గురించి చెప్తూ "పాపము 432 రూలు ప్రకారం జరుగుతుంది" అన్నాడు. వెంటనే ఒక యువకుడు లేచి "ఫాదర్! ప్రక్షాళన ఏ రూలు ప్రకారం జరుగుతుంది" అడిగాడు.

ఫాదర్ రూల్ చెప్పాడు. ఆ యువకుడు "యికనుండి ఎప్పుడూ ప్రక్షాళన రూలే పాటిస్తా ఫాదర్" అన్నాడు.

☺ ఒక సభలో గాంధీగారు మాట్లాడుతూ "పతి అడుగుజాడల్లో నడవడం పతివ్రతా లక్షణం" అన్నారు. వెంటనే ఒక స్త్రీ లేచి "చచ్చానండీ బాబూ! నా పతి ఒక పోస్ట్‌మ్యాన్" అంది. అందరు గొల్లుమన్నారు.

☺ ఇద్దరు బాల్యస్నేహితులు పాతిక సంవత్సరాల తర్వాత మొదటిసారిగా



కల్సుకొన్నారు. మొదటివాడు యింకా వివాహం చేసుకోలేదు అన్నాడు. రెండోవాడు తనకి పెండ్లి అయిందని నలుగుర్ను కొడుకులని చెప్పి యింటికి తీసుకువెళ్ళాడు.

రెండోవాడు తన కొడుకులను పరిచయం చేస్తూ -

"వీడు మా మొదటి అబ్బాయి; వకీలు

వీడు మా రెండో అబ్బాయి; డాక్టరు

వీడు మా మూడో అబ్బాయి; ఇంజనీర్

వీడు మా నాలుగో అబ్బాయి; వీడికి చదువబ్బలేదురా!

ఏవో పిచ్చి చెట్టు ఆకులు తెచ్చి రోడ్డుమీద గొప్పలు కొట్టుకుంటూ తిరుగుతాడు.

మొదటివాడు : అలాంటి కొడుకువల్ల నీ గౌరవంపోతుందిరా! బయటకు గెంటేయ్.



రెండోవాడు నెమ్మదిగా అంటున్నాడు :"గట్టిగా అరవకురా బాబూ! వాడేరా మొత్తం ఇంటిని లాక్కొస్తుంట. ఆశ్చర్యపోయాడు దోస్త్.

☺ బాగా లావుగానున్న ఒకావిడ తను పడుకొన్న సోఫామీదనుండి భూకంపంవల్ల ఒక్కసారిగా క్రిందపడింది. ప్రక్కనే ఉన్న మొగుడు కళ్ళు తెరచి" "ఏమే భూకంపంవల్ల నువ్వు పడ్డావా? నువ్వు పడ్డం వల్ల భూకంపం వచ్చిందా".

☺ ఒక యజమాని నౌకరు మీద కోపంతో అరుస్తున్నాడు. "నేను ఒక గంటనుంచి గంట మ్రోగిస్తునే ఉన్నా! సమాధానం లేదే!"

సార్ మీరు మా యజమాని. ఒక గంటేమిటండీ, దినమంతా మ్రోగించవచ్చు" కాని దానికి నోరులేదుగా".



☺ గ్రుడ్డివాణ్ణి, ఓ అర్ధరూపాయి దానం చేయండి బాబయ్యా!

"నువ్వు గుడ్డివాడివేంటి? నీకు ఒక్క కన్ను బాగానే ఉందిగా!

"అయితే పావలా ధర్మం చేయండి బాబూ".

☺ "నాన్నా! తాజ్‌మహల్ ఎక్కడ ఉంది?" అడిగాడు కొడుకు. "అమ్మనడగరా! ఒక చోట సరిగ్గా ఉంచదు. వస్తువులన్నీ చిందర వందరగా పెడుతుంది". నాన్న సమాధానంతో జుట్టు పీక్కున్నాడు కొడుకు.

☺ ఒక త్రాగుబోతు తడబడుతు యింటికొచ్చి వాళ్ళావిడతో అంటున్నాడు. "డార్లింగ్! ఈ రోజు మా క్లబ్‌లో కాంపిటిషన్ జరిగింది తెలుసునా?"

"అవునా! సెకండ్ ఎవరొచ్చారు?" తడుముకోకుండా అడిగింది భార్య.

☺ ఎరువులు, విత్తనాల షాపు దివాలా తీసింది. దాని పేరు "రైతు డిపో". అందులో ఒక సారాదుకాణం తెరిచారు. యిది తెలియని ఒక పల్లెటూరి రైతు ఎరువులమందు తీసికొందామని వచ్చాడు.
"కలుపు మొక్కలను చంపే మందుందాండీ"
"మా దగ్గర కలుపు మనుషులను చంపేమందు ఉందండి".



☺ చాలా రోజుల తర్వాత స్కూల్సు తెరిచారు. బడికి వెళ్ళనని మారాం చేస్తున్న కొడుకుతో అమ్మ అంటోంది. "బడికెళ్ళు! లేకపోతే పాడయిపోతావు' 'ఏముందమ్మా బడిలో! మాష్టారికి చెప్పలేక చస్తున్నాం. ప్రతిసారి అన్ని విషయాలు మమ్మల్నడిగే తెలుసుకొంటారు" చెప్పాడు కొడుకు.

☺ ఒకామె "నేను పతివ్రతను కాను" అనే నవల చదువుతోంది. ఇంతలో వాళ్ళాయన వచ్చి "ఏంటే చదువుతున్నావు?" అని అడిగాడు. చెప్పిందావిడ. "ఆఁ! అది ఎప్పుడో తెలుసుగా నాకు. వేరే తెలుసుకోవాలా ఏంటీ" అన్నాడు. ఒక్కసారిగా హూంకరించిందావిడ.

☺ ఒక గయ్యాళి భార్య "ఫైర్‌బ్రాండ్" అనే నవల చదువుతోంది. వాళ్ళాయన అడిగాడు "ఏం చదువుతున్నావే!" చెప్పిందావిడ. "నీవే ఒక ఫైర్‌బ్రాండ్‌వి" మళ్ళీ వేరే చదవటం ఎందుకు".

☺ "ఏమే వచ్చి చాలా సేపయింది. భోజనం వడ్డించవే!" "ఇదిగో



వచ్చేస్తున్నానండి' "ఐడోంట్‌కేర్" నవల చదువుతున్నాను" చెప్పిందావిడ.
"ఏనాడు కేర్ చేశావు గనుక నన్ను" గొణుక్కొన్నాడు భర్త.

☺ ఒక ప్రైవేట్ నవల్సు అద్దెకిచ్చే షాపుకి ఒకావిడ వచ్చింది. కొత్త నవల్సు ఏమన్నా వచ్చాయేమోనని అడిగింది. షాపువాడు చెప్పాడు. వెంటనే ఆవిడ వాడి చెంప పగులగొట్టింది. ఇంతకి ఆ నవల పేరు "వస్తావా! ముద్దిస్తా"



☺ బారు షాపు యజమాని ఇంటికి ఒక అర్ధరాత్రి ఫోను వచ్చింది. "ఏమండీ! షాపుతీయండి సార్! నేను ఇంటికెళ్ళాలి. లేకపోతే మా ఆవిడ కోప్పడుతుంది".

☺ ఒక పార్కుకి ఇద్దరు ప్రేమికులు వచ్చారు. ప్రియుడు ఏదో నవల చదువుతూ ఎంతకీ మాట్లాడటంలేదు. ప్రియురాలు అంటోంది.
"ప్రియా! ఏంటి చదువుతున్నావు. మాట్లాడు ప్రియా".
ప్రియుడు : "చిక్కలేదు చిన్నదాని అచూకీ" (నవల పేరు చెప్పాడు)

☺ ఒకావిడ భర్తతో పోట్లాడుతోంది "ఎప్పుడు చూసినా తాగి వస్తారు. ఇంటిని అస్సలు పట్టించుకోవటంలేదు. అంది.
భర్త : ఏం పట్టించుకోను. నువ్వు వచ్చిందిప్పుడేగా.

☺ భర్త : "ఏంటే అంత తీక్షణంగా చదువుతున్నావు"
భార్య : "వర్షం కురిసిన రాత్రి" నవల చదువుతున్నానండీ.
భర్త : అదేగా నా కొంపముంచింది.

😊 ఒక మంగలిషాపువద్దకు ఒకడొచ్చి "ఎంతసేపు పడ్తుంది" అని అడిగాడు. "యింకా నలుగురికి చేయాలండీ. తర్వాత మీరే" అన్నాడు. ఆయన వెళ్ళి మర్నాడు వచ్చాడు. "యింకా అయిదుగురికి చెయ్యాలండీ" చెప్పాడు మంగలి. ఆయన మళ్ళీ వెళ్ళిపోయాడు. యిలా చాలాసార్లు జరుగుతోంది. ఒక రోజు మంగలి తన అసిస్టెంటుతో "ఈయన రోజూ యిలా అడిగి వెళ్ళిపోతున్నాడు. ఈయన ఇల్లెక్కడో తెలుసుకో! అసిస్టెంటు ఆయన వెనుకే వెళ్ళి తిరిగి వచ్చాడు. మంగలి అడిగాడు "ఎక్కడరా ఆయన యిల్లు".

అసిస్టెంటు : లేదండీ! తిన్నగా మీ యింటికే వెళ్తున్నాడు". మంగలికి కంగారు పుట్టింది.

😊 డాక్టరుగారూ! నా భార్య ఆరోగ్యం బాగు చేయాలండీ! ఈ రోజుల్లో డాక్టర్లు కూడా వ్యాపారులుగా మారిపోతున్నారు. మా తాతకి మలేరియా జ్వరమొచ్చి టైఫాయిడ్‌తో చనిపోయాడు. "నా దగ్గర అలాంటి పొరబాట్లేమీ జరగవులెండి. యిక్కడ ఎవరికైనా మలేరియా వస్తే మలేరియాతోనే పోతారుకాని టైఫాయిడ్‌తో పోరు" చల్లగా జవాబిచ్చాడు.



😊 ఒక ట్రావెలింగ్ సేల్స్‌మేన్ భార్య : మీరు టూర్‌కి వెళ్ళినపుడు చాలా బోర్‌గా ఉంటోందండీ"



ట్రా. సేల్స్‌మేన్ : నాకు మాత్రం బాధవుండదూ! నీ దగ్గరే ఉన్నాననుకో!

భార్య : అందుకే కదండీ బాధ!

😊 బిచ్చగాడు : అమ్మా! ఆకలేస్తోంది. తింటానికేమన్నా ఉంటే పెట్టమ్మా!

గృహిణి : ఉందికాని! ఆయన్ని కూడా రానీ! యిద్దరికీ చెరోసారి పెట్టలేను అంది కోపంగా.

😊 ఒక కారు, ఒక వ్యక్తిని ఢీకొంది. గలాటా జరుగుతోంది. కారాయన గొప్పగా,

కారాయన : "ఏరా! నాకు కారు నడపటం రాదంటావుట్రా!" పది సంవత్సరాలనుండి కారు నడుపుతున్నాను.

వ్యక్తి : ఏరా! చిన్నప్పటినుండి నడుస్తున్నాను. నాకు నడవటం రాదంటావుట్రా! బేవకూఫ్.



😊 కాలేజిలో ఒక అమ్మాయి తన స్నేహితురాలితో అంటోంది:

మొదటి అమ్మాయి : మా అన్నయ్యని నగరంలో ఉన్న ఒక గొప్ప అందగత్తె పెండ్లి చేసుకుంటానని ప్రమాణం చేసిందటె.

రెండో అమ్మాయి : నేను మీ అన్నయ్య మొగమెప్పుడూ చూడలేదే! (గొప్పగా చెప్పింది).

😊 కోర్టులో ఒక మహిళతో వకీలు "నీకు చదువురాదని చెప్తున్నావు. మరి నేనడిగే ప్రశ్నలకు యింత తెలివిగా సమాధానం చెప్తున్నావు'

మహిళ : పిచ్చి పిచ్చి మూర్ఖప్రశ్నలకు జవాబు చెప్పటాన్కి చదువు ఎందుకు? ప్రశ్నించింది.

☺ యజమాని మేనేజర్‌తో : క్యాషియర్‌గా ఈ మెల్లకన్ను, బట్టతల, పొట్టిముక్కుగల వాడెక్కడ దొరికాడయ్యా నీకు!

మానేజర్ : సార్! ఎప్పుడైనా క్యాషియర్ డబ్బు పుచ్చుకొని పారిపోతే గుర్తించటం తేలికౌతుందని (ప్రక్కనే ఉన్న క్యాషియర్ బిత్తరపోయాడు)

☺ ఒక క్లాసులో గ్రామరు పాఠం జరుగుతోంది. టీచరు కుర్రాణ్ణి



అడిగింది. ఒరేయ్! నీ పెన్సిలేదిరా? "నా దగ్గర లేదండీ" చెప్పాడు.

టీచరు : అరే అలా చెప్పకూడదు ఇలా చెప్పాలి అని చెప్తూ "నా వద్ద పెన్సిలు లేదు, నీ వద్ద పెన్సిలులేదు. ఆయన వద్ద పెన్సిలు లేదు. మా వద్ద పెన్సిళ్ళు లేవు అంటూ చెప్తోంది. వెంటనే కుర్రాడు "అరే విచిత్రంగా ఉందే! ఇంతమంది పెన్సిళ్ళూ ఎక్కడికెళ్ళాయి?".

☺ డాక్టరు "మీరు సిగరెట్టు మానేయాలండీ!"

వ్యక్తి : "ఏం! ఎందుకని! ఏమన్నా! నష్టంజరుగుతుందా నాకు"

డాక్టరు : మీక్కాదు! నాకే! మీరు నా సోఫా అంటిస్తున్నారు.

☺ ఒక సింహం పిల్ల, ఒక లేడిపిల్ల ఆటలాడుకుంటున్నాయి. దూరం నుంచి తల్లిసింహం చూసి దాని పిల్లసింహంతో:తినే వాటితో



ఆటలాడు కోరాదమ్మా" అని నీతులు చెప్తోంది.

☺ "ఒరేయ్ నీవు జైలుకెందుకెళ్ళావు"

"దొంగతనం జేసి పట్టుబడ్డాన్రా"

"ఏం దొంగతనం చేశావేమిటి"

"ఆ! ఏముందీ! చీరదొంగిలించానంతే"

"ఎవరిదీ!"

"మా అమ్మగారిది"

☺ "ఏరా! యిప్పుడు తలుపు తెరిచినావిడేనా! నీ భార్య" అడిగాడు.

"లేకపోతే యింత ఛండాలమైనదానిని దాసిగా పెట్టుకుంటానా?".

☺ ఒకడొక డాక్టరు దగ్గరకువెళ్ళాడు. డాక్టరుమందురాసిచ్చి అరవై రూపాయలు తీసుకున్నాడు.

అతని స్నేహితుడు : అరే! అంత ఎక్కువా?

వ్యక్తి : మరి ఆయన కూడా బ్రతకాలిగా.

స్నేహితుడు : మందుకొన్నావా?

వ్యక్తి : కొనలేదురా?

స్నేహితుడు : ఏం ఎందుకని.

వ్యక్తి : మరి నేను కూడా బతకాలిగా.



☺ యిద్దరు వ్యక్తులు టెలిఫోన్‌లో మాట్లాడుకుంటున్నారు.

మొదటివాడు : హాల్లో! ఎక్కడున్నావు ఇన్ని రోజులూ?

రెండోవాడు : హాస్పిటల్‌లో.

మొదటివాడు : అయ్యో పాపం!

చాలా కష్టమొచ్చిందే!

రెండోవాడు : ఏంకాదురా! మంచిదే! ఇక్కడి నర్సనే పెళ్ళి చేసుకున్నారా?

మొదటివాడు : బాగుందిరా!

రెండోవాడు : లేదురా! ఆ నర్సుకంతకుముందే పెండ్లి అయిందటరా! ఐదుగురు పిల్లలు కూడానట్రా!

మొదటివాడు : అయ్యో పాపం! చాలా కష్టమొచ్చిందే!

రెండోవాడు : లేదురా! ఆ నర్స్ యిక్కడ ఒక్క పెద్దభవంతికి ఏకైక వారసురాలట.

మొదటివాడు : మంచిదిరా!

రెండోవాడు : లేదురా! ఆ యిల్లు మంటల్లో తగలబడిపోయిందిరా?

మొదటివాడు : అయ్యో పాపం! చాలా బాధగావుందిరా!

రెండోవాడు : లేదురా! నర్స్ కూడా తన పిల్లలతో ఆ మంటల్లో చనిపోయిందిరా?

మొదటివాడు : బాగుందిరా! బ్రతికిపోయావు!

రెండోవాడు : అవునురా! యిప్పటికి బ్రతికిపోయాను.

☺ ఒకడొక హోటలుకెళ్ళి సుష్టుగా తిన్నాడు. వైటర్ బిల్లు పట్టుకొచ్చాడు. తన దగ్గర డబ్బులు లేవన్నాడు కష్టమరు. మేనేజరు వచ్చి నాలుగు తన్ని బయటకు పంపించాడు. వెంటనే వైటర్‌కేసి తిరిగి "నీకు బుద్ధిలేదురా" అన్నాడు.

"అవునండీ! నాకు బుద్ధిలేదు. టిప్పుకూడా తీసుకోలేదు" అంటూ మేనేజర్ని ఒక్కటిచ్చి బయటకు నడిచాడు.

☺ చింటూ ఏడుస్తూ యింటికొచ్చాడు. వాళ్ళమ్మ "ఎందుకేడుస్తున్నావురా"



అని అడిగింది. "నన్ను రోడ్డుమీద ఒకడు కొట్టాడు".

"ఎవడురావాడు! వాణ్ణిగుర్తుపట్టగలవా? వాడి వీపు చీరేస్తాను"

"గుర్తుపట్టగలను మమ్మీ" "ఎలాగరా?" "వాడి చెవి నా జేబులో ఉందిగా?"

☺ మాష్టారు : రాజూ! ఆపరేషన్ చేసేటప్పుడు డాక్టరు తన మొహాన్నీ గుడ్డతో ఎందుకు కట్టుకుంటాడురా!

రాజు : ఆపరేషన్ ఎవరు చేశారో తెలియకుండా ఉండటం కోసం.

☺ ఒక క్లాసులో ప్రాక్టికల్ పిరియడ్ జరుగుతోంది. అది కో-ఎడ్యుకేషన్ మగపిల్లలకో లైను దాని ఎదురుగా ఆడపిల్లలకోలైను ఉంది. ఇన్‌స్ట్రక్టర్ పాఠం చెప్తూతూ "పై రెండూ పట్టుకుని క్రిందనుండి తోయండి" అనేసరికి ఆడపిల్లల మొహాల్లో నెత్తురు చుక్కలేదు.

☺ హాజరు తీసుకున్న తర్వాత ఒక ప్రొఫెసర్‌గారు పుస్తకాన్ని తీసుకొని "ఆ! నిన్న ఎక్కడున్నాము మనం" అడిగాడు. కొంటె కుర్రాడొకడు "ఈ క్లాసులోనే సార్!" అన్నాడు వెటకారంగా. ప్రొఫెసర్ : ఆ! ఆ! యింతకంటే ముందుకెళ్ళే సీన్‌లేదులే. మీకు" చురకంటించాడు. బిత్తరపోయారు పిల్లలు.



☺ ఒక నత్తివాడు హోటలుకెళ్ళాడు. వెయిటర్ వచ్చి ఏంకావాలని అడిగాడు.

నత్తివాడు :పూ....పూ.....పూ.....

..(నత్తుతున్నాడు)

సహాయం చేద్దామని వెయిటర్ : పూరీయా.

అవును అన్నాడు, తెచ్చి యిచ్చాడు వెయిటర్ యింకా ఏం కావాలన్నాడు.

నత్తివాడు : పూ.....పూ.......పూ......

వెయిటర్‌కి ఓపిక నశించి : నీ కన్నీ పూ......కు సంబంధించిన పదార్థాలే కావాలా చిరాకుపడ్డాడు.

☺ ఓ తండ్రి తన కుమారునికి నీతులు చెప్తూ "చూడరా బాబూ! నువ్వెప్పుడూ పెళ్ళిచేసుకోకురా! చాలా అనుభవంమీద చెప్తున్నాను"

కొడుకు తండ్రితో :పెండ్లిచేసుకోను! నాన్నా! ఉంచుకుంటా"



☺ అమ్మతో కొడుకు : అమ్మా! బట్టలెందుకు యిస్త్రీ చేస్తున్నావమ్మా!

అమ్మకొడుకుతో : ముడతలు పోవటాన్కి-

కొడుకు : అయితే అమ్మా! నానమ్మ ముడతలు కూడా పోగొట్టు.

☺ మేనేజర్ : నా పెన్సిల్ ఎక్కడుందిరా?

సర్వెంట్ : సార్! చెవిలో ఉందండీ!

మేనేజర్ : వెధవాయ్! నాకు టైములేదు. ఎవరి చెవిలో ఉందో చెప్పు త్వరగా!

☺ ఒకడొక కారులోపోతున్నాడు. ఇంతలో కారుకి కుదుపు వచ్చింది.

ఆయన డ్రైవరుతో : ఏంటీ! ఏమయిందీ!

డ్రైవరు : బండరాయి అడ్డువచ్చిందండి.



యజమాని : హారన్ మ్రోగించలేకపోయారా?

☺ ఒక యజమానురాలు వంటావిడతో అంటోంది.

యజమానురాలు : "చూడండి! మేము ఉదయమే ఎనిమిది గంటలకే టిఫిన్ తీసుకుంటా!

వంటావిడ : ఫరవాలేదండి ఒక వేళనేను లేటయితే మీరు తినేయండి. నాకు వేరే గిన్నెలో పెట్టి ఉంచండి.



☺ యజమాని : ఓరి చవటా! వర్షపునీరు యింట్లోకి వస్తోందిరా!

నౌకరు : తలుపుగడియపెట్టాం కదా! ఎవరైనా లోపలికెలా వస్తారండీ!

☺ యజమాని నౌకరుతో : ఒరేయ్! ఆవుకి పచ్చకళ్ళద్దాలు ఎందుకు పెట్టావురా?

నౌకరు : మన ప్రాంతంలో పచ్చగడ్డి దొరకటంలేదండీ! అందుకని.

☺ నౌకరు : సార్! ఏదైనా పని ఇప్పించండి సార్!

యజమాని : సరే! రేపటినుండి పనిలోకి రా!

నౌకరు (కుర్చీలో కూర్చొంటూ) : ఎన్ని గంటలకు సార్!

యజమాని : అరే నువ్వు కుర్చీలో కూర్చుంటున్నావేంటి? నువ్వు నౌకరువు కదా!

నౌకరు : రేపటినుండి సార్!

☺ యజమాని : ఏరా! నన్ను పిచ్చివాణ్ణి అనుకొంటున్నావా?

నౌకరు : నాకేంతెలుస్తుంది బాబయ్యా! నేనీరోజేగా పనిలోచేరిందీ!

☺ యజమానురాలు : నా వర్షపుకోటు తొడుక్కున్నావేం!

దాసి : క్షమించండి! మీ ఖరీదైన పట్టుచీర తడిసిపోకుండా ఉండటాన్కి.

☺ యజమాని : (నేలమీద పడివున్న సిగరెట్టు పీకను చూసి) చౌకీదార్! ఇది నీదేనా?

చౌకీదార్ (వినయపూర్వకంగా) : నాదికాదండీ! మొదట మీరే చూశారు కాబట్టి మీరే తీసుకోండి! నాకేం వద్దులెండి సార్!

☺ యజమాని : మొన్ననే కదరా! క్రొత్తటైర్ వేయించాం. అప్పుడే పోయిందా!

డ్రైవరు : సార్! శంఖంకొమ్ముమీద పడి బ్రద్దలయిందండి.

యజమాని : నువ్వు శంఖంకొమ్ము చూపించలేదుమరి!

డ్రైవరు : సార్! ఎట్లా చూపించనండీ! ఏ శంఖంకొమ్ముమీదనుండి కారుపోయిందో అది ఆ మనిషి జేబులో ఉందండీ.

☺ అక్కాతమ్ముళ్ళిద్దరు మాట్లాడుకుంటున్నారు. ఓ పందెం కాచుకొన్నారు.



తమ్ముడు (నాన్నతో) : డాడీ! నీకు సింహం అంటే భయమేనా!

తండ్రి : లేదు.

తమ్ముడు (నాన్నతో) : మరి ఏనుగంటే?

తండ్రి : ఏమాత్రం భయంలేదు.

తమ్ముడు : అయితే నీకు భూతాలంటే భయమన్నమాట!

తండ్రి : అస్సలులేదురా! భూతాలంటే నా కస్సలు భయమేలేదు.



అక్కవెంటనే ఒక్కసారిగా : చూశావా! నేను ముందే చెప్పానుకదా! “అమ్మంటే తప్ప” నాన్నకి యింకెవరన్నా భయంలేదని. కదు డాడీ! (వాళ్ళ డాడీ కిక్కురుమనలేదు)

☺ కొడుకుతో తండ్రి : నీకు తెలుసునా! నీ వయసులో నెహ్రూగారు తన క్లాసుకే లీడరు అయ్యారు! మరి నువ్వో!

కొడుకు తండ్రితో (నవ్వుతూ) : తెలుసునాన్నా! మరి మీకిది తెలుసునో లేదోగాని మీ వయస్సులో ఆయన దేశానికే ప్రధానమంత్రి అయ్యారు. మరి నువ్వో డాడీ!

☺ ఒక వకీలు తన కొడుకుతో : ఒరేయ్! ఒక్క క్షణంలో అబద్ధం చెప్పగలిగితే ఐదు రూపాయిలిస్తారా?



కొడుకు : యిప్పుడే కదా డాడీ! పది రూపాయలిస్తానన్నారు. అప్పుడే మాట మార్చేస్తున్నావేంటి? (కొడుకు తెలివికి బిత్తరపోయాడు)

☺ తండ్రి : ఏరా! పెద్దయిన తర్వాత నువ్వు పళ్ళడాక్టరవుతావా? లేక ముక్కు డాక్టరవుతావా?

కొడుకు : పళ్ళడాక్టరవుతా డాడీ!

తండ్రి : ఏం! ఎందుకని?

కొడుకు : పళ్ళేమో 32, మరి ముక్కు ఒక్కటేగా.

☺ కొడుకు : డాడీ! మీకో సంతోషకరమైన వార్త!

తండ్రి : ఏంట్రా అది!

కొడుకు : ఈ సంవత్సరం మీరు నాకు కొత్త పుస్తకాలు కొనక్కర్లేదు

తండ్రీ : ఏం! ఏదయినా స్కాలర్‌షిప్ వచ్చిందా!

కొడుకు : లేదు డాడీ! నేను ఫెయిలయ్యాగా?

☺ తండ్రి : ఒరే పెద్దగాడిదా? ఇలా రారా!

కొడుకు : అలా పిలవకు డాడీ! అందరూ నన్ను గాడిద తండ్రి అంటుంటే నా కిష్టం ఉండదు.

☺ తండ్రి : ఒరేయ్ మీరు స్కూల్లో ఎలా అల్లరి చేస్తార్రా!

కొడుకు : మీ ఆఫీసులోకిమల్లేనే!



☺ భార్యభర్తతో : కొంచెం పిల్లలను చూసుకోండి! నేను డాక్టరు దగ్గరకు వెళ్ళివళ్ళు పీకించుకువస్తాను.

భర్త : వద్దే బాబూ! పిల్లల్ని నువ్వే చూసుకో! నేనే పండ్లు పీకించుకు వస్తా!

☺ భార్యతో భర్త : ఏమేవ్! నేనివాళ రెండు రూపాయలు ఆదా చేశానే.

భార్య : ఎలా?

భర్త : ఆఫీసునుండి వచ్చి బస్‌స్టాప్‌లోనుంచున్నా! బస్ వచ్చింది.



వరుసగా అందరం ఎక్కుతున్నాం! నా వద్దకు వచ్చేసరికి బస్ నిండిపోయింది. వెళ్ళి పోయింది. నాకు కోపంవచ్చి దాని వెంటే పరిగెత్తాను. తెలియకుండా వచ్చేశానే!

భార్య : మొత్తానికి తెలివితక్కువ వాడనిపించావు.

భర్త : అదేమే!

భార్య : ఆ పరుగెట్టేదేదో ఏ టాక్సీ వెనుకో పరుగెడితే పదిరూపాయలు మిగులునుగా!

☺ ఒక స్త్రీ తన భర్తను చంపినందుకు కోర్టులో వ్యాజ్యం జరుగుతోంది. సాక్ష్యాధారాలు అన్నీ పరిశీలించిన మీదట జడ్జి ఆమెకు యావజ్జీవ కారాగారవాస శిక్ష విధించాడు.

వెంటనే ఆమె లేచి : క్షమించండి యువరానర్! నేనొక విధవను. దిక్కులేనిదానను. కనికరించండి సార్! అని ప్రాధేయపడింది. (జడ్జి బిత్తరపోయాడు).



☺ భార్యా భర్తలిద్దరూ పోట్లాడుకొంటున్నారు.

భార్య : మీరు రోజూ ఈ విధంగా రాత్రి పది, పదకొండు గంటలకొస్తే. మిమ్మల్ని వదిలేసి ఎవర్నైనా కట్టుకుపోతా!

భర్త : అయితే. రెండిండ్ల అవతలనున్న సుబ్బారావును కట్టుకునిపో!

భార్య (ఆశ్చర్యపోతూ) : ఏం!

ఆయన్నే ఎందుకు కట్టుకోవాలి.

భర్త (శాంతంగా) : నేను సుబ్బారావు మీద పగతీర్చుకోవాలి.

☺ భార్య : మీరు అస్తమానూ సాధించక్కరలేదు. నాలాంటి భార్యమీకు అసలు దొరకనే దొరకదు.

భర్త : మళ్ళీ నీలాంటి భార్యను పెళ్ళి చేసుకొనే మూర్ఖుడెవడుంటాడులే!

☺ భార్య : ఏమండీ! మర్చిపోకండీ! ఈరోజు సాయంత్రం వచ్చేటపుడు తప్పకుండా ఫ్యాన్ తీసుకురండీ! ఈ వేడికి ఉండలేకుండా ఉన్నాము ఇంట్లో!



భర్త : సరే! ఈ రోజు తప్పకుండా తీసుకొస్తాలే.

(మామూలుగా ఆయన ఆ రోజు కూడా ఏం తీసుకురాకుండానే వచ్చాడింటికి)

భార్య : ఏం! ఎందుకు తీసుకురాలేదు ఫ్యాను! (గద్దించింది).

భర్త (సావధానంగా) : తీసుకువద్దామనే షాపుకెళ్ళాను. కాని దాని ధర చెప్పేసరికి ముచ్చెమటలుపోసాయి. ఆ చెమటల్నే ఆరబెట్టలేక పోయింది. ఇంకెందుకులే అని మానేశాను.

☺ భర్త : రాధా! నీళ్ళు కాచవే లేకపోతే....

భార్య : లేకపోతే!

భర్త : ఏం చేస్తాను! చన్నీటితోనే స్నానం చేస్తా!

☺ ఒరేయ్! పెద్దఏనుగును బుల్లి ఏనుగుగా చేయగలరా!



పిల్లలు : ఓ! అదెంతపనండీ! మీరు ముందర పెద్ద ఏనుగును తీసుకురండి!



☺ ఒక పత్రికావిలేఖరి ఒక మహిళా స్విమ్మర్ (ఈతగత్తె)ను ప్రశ్నించాడు. మీరు ఈతకొట్టేటపుడు దేన్ని గురించి విపరీతంగా భయపడతారు?" "మేకప్ పోతుందేమోననే భయంతో" సావధానంగా చెప్పింది.

☺ ఒక సినిమా షూటింగ్‌కు ఒక ప్రఖ్యాత నటీమణి వచ్చింది. పియానో మీద పాట పాడే సన్నివేశం. ఆమె చాలా పొడుగు. పియానో డ్రాయరు క్రిందకుంది. వెంటనే సెట్టింగ్ వేసినాయనను పిలిచి "డ్రాయర్ ఎత్తి పెట్టండి. లేకపోతే ఇబ్బందిపడాలి.

☺ ఒక మహిళ గర్భవతియై హాస్పిటల్‌లో చేరింది. "డాక్టరుగారూ! డెలివరీ టైములో తప్పకుండా నా పతి నా దగ్గరుండాలా?

"ఉంటే వాళ్ళ నాన్నకుమల్లే పండంటి బిడ్డ పుడతాడు" చెప్పాడు డాక్టరు.

"లేదు లేదు! నా భర్త ఆ పిల్లవానికి తండ్రికాదు. ఒక వేళ యిద్దరూ వస్తే కొట్లాడే పిల్లాడు పుడతాడు. వద్దు వద్దు" ఆవేశంగా అంది ఆ మహిళ.

☺ ఒక రాజుగారు మరణించారు. ఆయన శవయాత్ర అత్యంత వైభవంగా జరుగుతోంది. సెంటర్‌లోనికి వచ్చేసరికి అక్కడ నిలబడి యున్న ఒక వ్యక్తి ప్రక్క వ్యక్తితో అంటున్నాడు "యిపుడు రాజుగారే

గనుక బ్రతికియుంటే యింత గొప్పగా శవయాత్ర జరుగుతున్నందు కెంత మురిసిపోయేవారో!

☺ మీకు కంప్యూటర్‌కి ఫీడ్ చేయటం వచ్చా? ఉద్యోగం కోసం వచ్చిన ఒక మహిళను అడిగాడు ఆఫీసర్.

"ఆ! వచ్చుండీ! కంప్యూటర్ ఏం తింటుందండీ" యువతి. (ఆఫీసర్‌కి మతిపోయింది).



☺ "నాన్నగారూ! ఈ పొగంతా ఎక్కడికి పోతుంది" తండ్రినడిగాడు కొడుకు.

"ఆకాశంలోకి" జవాబిచ్చిడు తండ్రి.

"డాడీ! ఆకాశంలో దేవుడుంటాడు కదా! మరి ఆయనకి ఊపిరి సలుపుతుందా? అమాయకంగా ప్రశ్నించాడు కొడుకు.

ఏం జవాబు చెప్పాలో తెలియక జుట్టుపీక్కున్నాడు తండ్రి.

☺ నువ్వు మా అమ్మాయిని పెండ్లి చేసుకుంటానన్నావు సరే! ముందు ఇది చెప్పు. మొత్తం కుటుంబభారం అంతా ఎలా భరిస్తావు!

భరించగలనండీ .........చెప్పాడు.

"అయినా! ఆలోచించు! అంతా కలిసి మొత్తం ఎనిమిదిమందిమి ఉంటాము.

☺ "బాబూ! ప్రశ్నాపత్రం ఎలా ఉందిరా?" అడిగాడు తండ్రి కొడుకుని.

"నేను యింకా రుచి చూడలేదు నాన్నా" అమాయకంగా చెప్పాడు కొడుకు.

☺ "బాబూ ఎవర్ని పెండ్లి చేసుకుంటావురా? అడిగాడు తండ్రి కొడుకుని



ముద్దుగా. "నాన్నమ్మను చేసుకుంతా న్నాన్నా!" చెప్పాడు ఐదేళ్ళ కొడుకు. "అదేంటిరా! అలా అన్నావు" కోపించాడు తండ్రి.

'మరి నువ్వు మా అమ్మను చేసుకోలేదేంటి?' అమాయకంగా బదులిచ్చాడు చిన్ని కొడుకు.

(వాడి అమాయకత్వానికి నవ్వాలో ఏడ్వాలో అర్థంకాలేదు ఆయనకు)

☺ మధ్యాహ్నం పన్నెండుగంటల వేళ ఎండ తీవ్రంగా మండిపోతోంది.



ఒక లావుపాటి ఆమె నడవలేక నడవలేక నడుస్తోంది. ఆవిడ వెనుకే ఒక కుర్రాడు అడ్డదిడ్డంగా నడుస్తూ వస్తున్నాడు. వెంటనే ఆవిడ వెనక్కితిరిగి "ఏం వర్సు కొట్టే ద్దామని వస్తున్నావా?"

"లేదండి! ఎండమండి పోతోంది. మీ నీడలో నడుద్దామని తాపీగా జవాబిచ్చాడు పిల్లవాడు.

☺ అమ్మకెలా తెలిసిందిరా! నువ్వు స్నానం చేయలేదని" అడిగింది వాళ్ళక్క "ఈ రోజు సబ్బు అంటించుకోవటం మరిచా" తాపీగా జవాబిచ్చాడు తమ్ముడు.